

కుక్కల దాడిలో మూడు గేదేలు మృతువాత

తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన కురువ చంద్రయ్య కురువరామయ్య లీగ దూడలను మూడు గేదేలు మృతువాత చెందాయి. శనివారం ఊర కుక్కలు దాడి చేసి మూడు లేక దూడలను చంపినట్లు ఆ గ్రామ సర్పంచ పుల్ల మౌని నర్సింహులు తెలిపారు.



రంగులు మారుతున్న.. 'రాజకీయం'

కొంత కాలంగా టీఆర్ఎస్‌కు దూరంగా ఉన్న అసంతృప్తి నేత జూపల్లి కృష్ణారావు పార్టీ మారుతారనే ప్రచారం ఊపందుకుంది. నేటికి టీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న ఆయన వారం రోజులు జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూస్తుంటే పార్టీ మారడం ఖాయమనే చర్చ జరుగుతోంది.జాతీయ పార్టీ కాంగ్రెస్, టీఆర్ఎస్‌లో మంత్రిగా ఎమ్మెల్యేగా ఓ వెలుగు వెలిగిన జూపల్లి పరిస్థితి నేడు ఎటూ తేల్చుకోలేక పోతున్నాడు.కొల్లాపూర్ నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా జూపల్లి గెలిచారు. వైఎస్, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో క్యాబినెట్‌లో ఉన్నారు. 2014-18 మద్యన పంచాయితీరాజ్ మంత్రిగా పనిచేశారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే ఆయన మీడియా ముందు మాట్లాడుతున్న తీరు చూస్తే... పార్టీ ఖాయం అని పలువురు చర్చించుకుంటున్నారు.

- అధికార పార్టీపై విమర్శల పర్వం
- జూపల్లి పార్టీ మారేందుకు రంగం సిద్ధం ?
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సడలుతున్న విశ్వాసం
- ప్రత్యామ్నాయం వైపు నాయకుల చూపు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొంత కాలంగా టీఆర్ఎస్‌కు దూరంగా ఉన్న అసంతృప్తి నేత జూపల్లి కృష్ణారావు పార్టీ మారుతారనే ప్రచారం ఊపందుకుంది. కల్వకుర్తి ఎత్తిపోతల నీళ్లను విద్యుత్‌కు వాడటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యుత్‌ను ప్రయివేటులో మనం కొనుగోలు చేయవచ్చు. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కుమారుడు సైతం కాంగ్రెస్ నుంచి బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే నాగం జనార్ధన్‌రెడ్డి ఈసారి బరిలో ఉంటాననే సంకేతాలు ఇచ్చారు. రెండు రోజుల క్రితం అధిష్టానం దగ్గర జరిగిన చర్యల్లో కూచుకుళ్ల రాజేష్‌రెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా నాగం సహకారం లేకుండా ఇక్కడ గెలవలేని ఆయన మద్దతు ఉండేలా చూడాలని అదిష్టానాన్ని కోరినట్లు తెలుస్తోంది. ఇంకా ప్రాధమికంగా నిర్ణయం జరగనప్పుటికీ 90 శాతం కాంగ్రెస్ నుంచి బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి.



ఇకకల్వకుర్తి నుంచి 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన వంశీచంద్‌రెడ్డి ఢిల్లికే పరిమితమైయ్యాడు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఆయనపై మంచి అభిప్రాయం లేదు. ఈసారి కొత్తవ్యక్తి వస్తేనే కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఇవ్వడమేగాక గెలిచి తీరుతామని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నుంచి ఎనిమిది నెలలుగా ఐక్యత పౌండేషన్ పెట్టి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న సుంకిరెడ్డిపై ప్రజాధరణ ఉంది. అతని కుటుంభం సైతం కాంగ్రెస్ నేపథ్యం కల్గి ఉంది. గతంలో వంశీచంద్‌రెడ్డి ఎన్నికల్లో నిలబడితే ఒక ఊరిలో బాద్యత తీసుకొని గెలుపుకోసం అహర్నిషలు కృషి చేశారు. ఇప్పుడు సుంకిరెడ్డికి అవకాశం ఇస్తారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఇక అచ్చంపేట విషయానికి వస్తే... ఇక్కడ నాగర్‌కర్నూల్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ పోటీ పడుతున్నారు. ఇప్పటికే హాత్‌సే హాత్ జోడో పేరుతో నియోజకవర్గం కలియ తిరుగుతున్నారు. డాక్టర్‌గా గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉంది. అనేక మందికి ఉచిత వైద్యం అందించారు. మరో వ్యక్తి ఇక్కడ లేడు. ఏకైక వ్యక్తి డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణకు టికెట్ ఖాయమని చెబుతున్నారు.

టీఆర్ఎస్‌కు ఎదురుగాలి

నాగర్‌కర్నూల్ జిల్లాలో టీఆర్ఎస్‌కు ఎదురుగాలి వీస్తోంది.నాగర్‌కర్నూల్ నుంచి మర్రి జనార్ధన్‌రెడ్డి తప్ప మిగితా వారి పట్ల ప్రజలకు మంచి పేరు లేదు. మర్రికి పలుకుబడితో పాటు వ్యక్తిగత పలుకుబడి ఉంది. పెళ్లీలు చేసి పేరు సంపాధించారు. వ్యక్తిగత పలుకుబడితో పాటు పార్టీ పథకాలు ఈయనకు అనుకూలంగా ఉండే అవకాశాలున్నాయి. అచ్చంపేట గువ్వల బాలరాజుకు, కొల్లాపూర్ బీరం హర్షవర్ధన్‌రెడ్డి పట్ల సానుకూల వాతావరణం కనిపించడం లేదు. ఇక కల్వకుర్తిలో జైపాల్‌యాదవ్ సైతం ప్రజలకు దూరం అయ్యారు. ఈ పరిస్థితిలో ఇక్కడ వ్యక్తులను మారిస్తే... టీఆర్ఎస్ గెలవడం కష్టమని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కల్తీ కల్లు తాగి పదిమంది అస్వస్థత

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు పట్టణంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న కల్తీ కల్లు, కల్తీ మద్యం విక్రాయాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని పోవడంతో కల్తీ కళ్ళు తాగి పదిమంది అస్వస్థకు గురైన సంఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. కుటుంబ సభ్యులు శిరీష తెలిపిన వివరాల ప్రకారం పాలమూరు పట్టణ శివారులో ఉన్న దొడ్డలోనిపల్లి, మోతీనగర్, కోయనగర్ ఇతర ప్రాంతాల పరిధిలో నివాసులు.మేము రోజు వారి కూలీలలం కూలి చేసుకున్నాక కాసింత కల్లు తాగారు. ఈ కల్తీ కల్లుతో డోస్ ఎక్కువగా ఉండడం 10 మంది అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. పదిమందిని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జిల్లా ఆస్పత్రి సూపడెండ్ ను వివరణ కోరగా కల్తీకల్లో డోస్ ఎక్కువగా ఉండడం వలన వీరికి అస్వస్థకు గురయ్యారని తెలిపారు. అందులో నలుగురు పరిస్థితి కొంత విషయమంగా ఉన్నదన్నారు. ఎవరికి ఎలాంటి ప్రాణాన్ని లేదని తెలిపారు.

జెట్టి ధర్మరాజుకు రాజగృహం పిలుపు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



సర్వజననేత దీనబంధువు మేధావి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతీయ నాయకులు జెట్టి ధర్మరాజుకు రాజగృహం అంబేద్కర్ ఇంటి నుండి పిలుపు వచ్చింది.శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో జెట్టి ధర్మరాజును వీబీఏలోకి ఆహ్వానించాలని తీర్మానం చేసినట్లు ఆపార్టీ కోఆర్టీనేటర్ బండి విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక న్యాయం కులవివక్ష లేని సమాజం కోసం అహర్నిశలు పోరాడుతూ...అంబేద్కర్ ఆశయ సిద్దికోసం పనిచేస్తున్న జెట్టికి వంచిత్ బహుజన్ అగాది నుంచి పిలుపు వచ్చింది. ఈ విషయం నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజవర్గంలో చర్చ జరుగుతోంది. ఇదే విషయం రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగే ఎప్రిల్ 14న ప్రకాష్ అంబేద్కర్ సమక్షంలో నిర్ణయం జరిగే అవకాశాలున్నాయి. మొన్నటి వరకు వివిధ పార్టీలలో ఉండి అనేక స్వచ్చందంగా కార్యక్రమాలు చేశారు.దేశంలో ఎవ్వరూ తీసుకోని విధంగా ఎమ్మార్పీఎస్ వర్గీకరణ న్యాయమైనదేనని తేల్చి చెప్పారు. నాటి కల్వకోల్ నామాల బాలస్వామి మొదలు కొని నేటి నిఖిత హత్య వరకు అనేక ఉద్యమాలు జరిపి విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అపార్టీకే వన్నె తెచ్చారు. ఇప్పుడు టీఆర్ఎస్‌లోనూ అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేస్తునే ఉన్నారు. స్థానిక రాజకీయ నాయకుల నిర్ణయం మీదనే ఆధారపడి ఉందన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్ట్స్ ప్రధానం



నవ తెలంగాణ- జడ్చర్ల

మండలంలోని గంగాపూర్ గ్రామంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు పరీక్షలు నిర్వహించారు. శనివారం జిల్లా పరిషత్ పాఠశాల అవర్ణంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో గ్రామానికి చెందిన విద్యార్థులు 23 మంది ప్రతిభ కనబరిచి కరాటే విన్యాసాలు ప్రదర్శించి బెల్ట్స్ సాధించారు. మనశ్రీ, అనుష ,అఖిల్ ,భూమిక ,నిక్షిత్, చరణ్, బిట్టు లకు ఎల్లో బెల్ట్ సాత్విక్, శ్రీను ,కుమార్, హర్షవర్ధన్ లకు ఆరెంజ్ బెల్ట్స్ యశ్వంత్, చరణ్, దీక్ష లకు గ్రీన్ బెల్ట్ వర్షిత్, చరణ్, ధనుష్, యశ్వంత్, నిక్షిత, అనిత లకు బ్లూ బెల్ట్ ధనుష్, నవీన్, శేఖర్ లకు మెరల్ బెల్ట్ సాధించినట్లు మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తెలిపారు కరాటే లో బెల్ట్ సాధించిన విద్యార్థులకు జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయ బృందం ,కరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ కేశవ్ గౌడ్, కరాటే మాస్టర్స్ సాయి యాదవ్, శివకుమార్ యాదవ్, వినయ్ కుమార్, అవినాష్ , కార్తీక్ తదితరులు పాల్గొని బెల్ట్స్ సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.

జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవ తెలంగాణ- జడ్చర్ల


మండలంలోని పోలిపల్లి గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడలను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య ప్రారంభించారు. శనివారం పోలేపల్లి వాలీబాల్ యూత్ అసోసియేషన్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లాస్థాయి పోటీల సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావని పెంచుతాయని అన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ లో దాదాపు 30 జట్లు పాల్గొనేందుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలిపిన ఆయన జయ పజయాలను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చేతనరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సర్పంచుల సంఘము రాష్ట్ర కార్యదర్శి ప్రణిల్ చందర్,టీఆరెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అశోక్ గౌడ్,శంకర్ నాయక్. కొంగళి నాగరాజు, విద్యకమిటీ చైర్మన్ శేఖర్.పి ఈ టి విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ లోనే కృష్ణా పుష్కరాలు

- అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్
- కేజీఎఫ్ సినిమాను తలపించేలా చెరువు పూడికను తొలగింపు

నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వాసులు పుష్కరాల కోసం కృష్ణా నదికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా ఉన్న పెద్ద చెరువు (ట్యాంక్ బండ్) ను కృష్ణానది నీటితో నింపాలని, పుష్కరాల సమయంలో స్థానికులు ఇక్కడే పుష్కర స్నానం చేసేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ట్యాంక్ బండ్ సుందరీకరణ, నక్లెస్ రోడ్డు, సస్పెన్షన్ బ్రిడ్జి, ఐలాండ్ నిర్మాణ పనులను పర్యాటకశాఖ మరియు ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి శనివారం సాయంత్రం మంత్రి పరిశీలించారు. చెరువులో ఉన్న పూడికను ఎక్కువ వాహనాలను ఏర్పాటు చేసి త్వర త్వరగా తరలించి కృష్ణా నీటితో నింపేందుకు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కృష్ణా పుష్కరాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండ స్థానికంగానే పుష్కర స్నానం చేసేందుకు కూడా మన ట్యాంక్‌బండ్ సిద్ధం కావాలన్నారు. పూడికతీత పనులు వేగంగా పూర్తవ్వాలంటే కేజీఎఫ్ సినిమాను తలపించేలా చెరువు పూడికను తొలగించాలన్నారు. ఎందుకు నిత్యం వందలాది ట్రిప్పర్లు మట్టి తరలించేలా చూడాలన్నారు. వర్షాలు పడక ముందే మొత్తం కూడిక తీసేసి చెరువు మొత్తాన్ని చదును చేసి కృష్ణా నీటితో నింపి అద్భుతంగా మార్చివేయాలన్నారు. సస్పెన్షన్ బ్రిడ్జ్ మీదుగా ఐలాండ్‌కు చేరుకుని అక్కడ చిన్న చిన్న ఫంక్షన్ లు చేసుకునేందుకు వీలుగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. పెద్ద చెరువులో ఈత పోటీలు, పడవ పోటీలను సైతం నిర్వహించేలా ఏర్పాటు చేస్తామన్నారు. మహబూబ్ నగర్ శిల్పారామం అంటేనే ప్రత్యేకత ఉట్టిపడేలా తుది మెరుగులు దిద్దాలని, ఎక్కడ రాజీ పడకూడదని మంత్రి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, పర్యాటకశాఖ ఎండి మనోహర్, సాగునీటిపారుదల శాఖ డీఈ మనోహర్, ఉన్నారు.



హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భాని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో మోడీ గో బ్యాక్ అంటూ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విభజన సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు ఏమిచ్చారు? బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ఏర్పాటు ఏమైందన్నారు. తెలంగాణకు గిరిజన. హార్టికల్చర్ యూనివర్సిటీ మంజూరు చేయాలని. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏమయ్యింది మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సంవత్సరాలు గడుస్తున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించడంలో విఫలమైందన్నారు. ఏ టాప్ రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఓటి నీటి మీది బుడగల మిగిలిపోయాన్నారు. సింగరేణిని ప్రైవేటు పరం చేస్తే సహించేది లేదన్నారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటిఐఆర్ రద్దు చేసిందన్నారు. కృష్ణానది జలాల పంపిణీ పంచాయతీపై రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి లాక్ ఉందా అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు కార్పొరేటు శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పండుతుందన్నారు సిలిండర్, పెట్రోల్,డీజిల్, ధరలను నియంత్రించాలని కోరారు. నిత్యవసర ధరలు రోజురోజుకు సామాన్య ప్రజలు ఎత్తుకు ధరలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆది విష్ణు, జాంగిర్,ప్రశాంత్, మొగిలి, కృష్ణ, ఆంజనేయులు, యాది, భరత్, పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ బడా కార్పొరేట్ ప్రైవేటు వ్యాపార తిమింగలాలకు కారు చౌకగా అమ్మివేసే నరేంద్ర మోడీ గో బ్యాక్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాల కిషన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా బి. బాలకిషన్ మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చకుండా, తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ గడ్డపై కాలు మోపే అధికారం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎందుకు నెరవేర్చడం లేదని నిలదీశారు. మోడీ పర్యటన కేవలం రాజకీయ లబ్ధి కోసమే చేస్తున్నారని మోడీ పర్యటనతో తెలంగాణ ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. తెలంగాణలో కూడా సింగరేణి లాంటి అనేక సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ కనపరుస్తూ బడ్జెట్ కేటాయింపుల్లో, నిధుల మంజూరులో విద్య ఉద్యోగ ఉపాధి కల్పనలో కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని అన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న తెలంగాణ లాంటి అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిరపరుస్తూ కూల దోచేందుకు శతవిధాల యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా సామాన్యులు వాడే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజల పైన తీవ్రమైన భారాలు మోపారు అని అన్నారు మరోకవైపు రవాణా రంగంపై 1824 వేల కోట్ల రూపాయలు టోల్ ట్యాక్స్ పేరుతో టాక్సీలు విధించి రవాణా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని ఆయన అన్నారు. కేవలం అదాని అంబానీలకు దేశ సంపద దోచుపెడుతున్నారని ఇదేమని అడిగితే జైళ్లలో పెడుతున్నారని మాట్లాడే స్వేచ్ఛ కూడా హరించి వేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి పుట్టగతులు ఉండవని ఆయన ఆరోపించారు. తెలంగాణపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. సురేష్,డి.రాము సిపిఐ నేతలు బి.ఆర్.విల్సన్, అమర జ్యోతి, శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు, శ్రావణ్ తరులు పాల్గొన్నారు.



ప్రయాణం.. ప్రమాదం

- పెద్దరేవెల్లి రోడ్డు గుంతలమయం.
- డబుల్ రోడ్డుకు నోచుకోని పెద్దరే వెళ్లి సింగల్ రోడ్డు.
- అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేస్తున్న వైనం
- పట్టించుకొని పాలకులు

పెద్దరేవెల్లి వెళ్లే రోడ్డు గుంతలమయం ఉండటంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏండ్ల తరబడి ఈ రోడ్డు గుంతలు గాని కనిపిస్తుంది.

నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రం నుంచి పెద్దరేవెల్లి వెళ్లే రోడ్డు గుంతలమయం ఉండటంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏండ్ల తరబడి ఈ రోడ్డు గుంతలు గాని కనిపిస్తుంది. ఇక్కడ క్రషర్ మిషన్లు ఉండటంతో భారీ టిప్పర్లు వెళుతుంటాయి జడ్చర్ల. షాద్‌నగర్. మహబూబ్‌నగర్ వాళ్ళ ప్రాంతాలకు డస్ట్ .కంకర చేరవేస్తుంటారు ఓవర్ లోడుతో వెళ్లడంతో ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ లక్ష్మారెడ్డి డబల్ రోడ్డు పనులు మంజూర గాయాన్ని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. గతంలో పలుసార్లు హామీలు ఇచ్చారు. నేటికీ హామీలు హామీలుగానే మిగిలిపోయాయి సింగల్ రోడ్డు ఉండటంతో ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ వారి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గౌతాపూర్, బోడజనంపేట, పెద్దరేవెల్లి, చిన్నరేవెల్లి , మదన్ పల్లి తొమ్మిది రేకుల వరకు ఈ రోడ్డు గుంతల మయం గా ఉందన్నారు. గతంలో షాద్‌నగర్ ఆర్టీసీ డిపో నాలుగు బస్సులను నడిపేది ప్రస్తుతం రోడ్డు పగిలిపోవడంతో కలెక్షన్ రాకపోవడంతో బస్సులను షాద్‌నగర్ డిపో మేనేజర్ బస్సులను రద్దు చేశారు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సహితం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని డబుల్ రోడ్డు పనులను ప్రారంభించాలని వాహనదారులు ప్రయాణికులు కోరారు.





మాస్టర్ మైండ్ విద్యార్థికి 6 ర్యాంకు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చుక్క లక్ష్మీబాయమ్మ టాలెంట్ టెస్టులో వనపర్తి జిల్లాలోని మాస్టర్ మైండ్ పాఠశాలకు చెందిన ఏడవ తరగతి చదువుతున్న బి ఆకాష్. బి ఆకాష్‌కు 6వ ర్యాంకు లభించింది. ఆరో తరగతి చదువుతున్న పి మహస్వి కి 10 వ ర్యాంకు సాధించిందింది. ఈ విద్యార్థులను మాస్టర్ మైండ్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం గౌతమ్ కుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

11న ఉచిత కంటి వైద్య శిబిరం

ఆత్మకూర్ : పట్టణంలో మంగళవారం గవర్నమెంట్ ఆసుపత్రి నందు మహబూబ్‌నగర్ కందూరు రాంరెడ్డి వారి సహకారంతో ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు 50 సంవత్సరాలు పైబడి ఉండవలెనని, అవసరమైన వారికి 12వ తేదీన మహబూబ్‌నగర్ నందు కంటి ఆపరేషన్లు చేయబడునని తిరిగి 13వ తేదీన గురువారం క్యాంపు స్థలం దగ్గర విడిచి పెట్టడం జరుగుతుందన్నారు. కావున వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,లేదా ఓటర్ కార్డు వ్యాక్సిన్ సర్టిఫికెట్ తీసుకొని రావాలని పేర్కొన్నారు. మండల పరిసర గ్రామ ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

ప్రపంచంలో అన్నింటికన్నా సహకార శక్తి బలమైనది

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





నవతెలంగాణ- వనపర్తి

ప్రపంచంలో అన్నింటికన్నా సహకార శక్తి బలమైనదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరేణి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహకార సంఘాల ద్వారా 208 మంది రైతులకు విడుదలైన రూ.2.30 కోట్ల విలువైన వివిధ రకాల రుణాలను లబ్దిదారులకు మంత్రి నిరంజన్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సమిష్టి పెట్టుబడితో కష్టపెడితే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందన్నారు. పాలమూరులో వేరుశెనగ, కంది, పప్పుశెనగ పరిశ్రమల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. నష్టాల సాకుతో ప్రభుత్వరంగ సంస్థలను ప్రధానమంత్రి మోడీ అమ్ముతున్నారని ఘాటుగా విమర్శించారు. నడిపే ప్రణాళిక, మనసు లేక కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నదన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. వినూత్న ఆలోచనలతో సహకార సంఘాల ఆదాయం పెంచాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వరి కొనుగోళ్లు, వ్యవసాయ యాంత్రీకరణ వ్యాపారంపై సహకార సంఘాలు దృష్టిపెట్టాలన్నారు. పాడి రైతుల సహకార సంఘం అమూల్ దేశానికే ఆదర్శంగా ఉన్నదన్నారు. మహారాష్ట్రలో రైతుల సారథ్యంలోని సహకార సంఘాల చక్కెర పరిశ్రమలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ఒక్కొక్క పరిశ్రమ విలువ రూ.300 కోట్ల నుండి రూ.1200 నుండి రూ.1500 కోట్ల విలువ చేస్తుందన్నారు. దేశంలో పరిశ్రమల విలువను పెంచి అధికమొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకుని నష్టాల పేరుతో వ్యాపారులు బ్యాంకులకు టోకరా వేసి సామాన్య ప్రజలకు నష్టం చేస్తున్నారన్నారు. తెలంగాణలో రైతుల భాగస్వామ్యంతో సహకార సంఘాల ద్వారా ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటు చేస్తామన్నారు.ఒక్క పరిశ్రమ మొదలైతే వందల పరిశ్రమల ఏర్పాటుకు అదే నాంది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అధికారులు పాల్గొన్నారు.

తల్లి మృతి.. కొడుకు పది పరీక్ష

నవతెలంగాణ -ఆత్మకూర్



చిన్నచింతకుంట మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన వాడు. సందీప్ తల్లి గత కొంతకాలం నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది ఆరోగ్యం క్షణించడంతో శుక్రవారం రాత్రి చనిపోయారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ నందు పది తరగతి చదువుతున్న సందీప్ శనివారం గణిత పరీక్షను పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో పరీక్ష రాశారు. ముగిసిన తర్వాత తల్లి అంత్యక్రియలకు హాజరయ్యారు.

11న చలో హైదరాబాద్ : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ- ఆత్మకూర్

11న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పది తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ పై రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు బీజేపీ కార్యకర్తల హస్తం ఉందన్నారు. స్వయానా బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర పన్నాడని అన్నారు. దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ స్వ ప్రయోజనాల కోసం బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం తగదన్నారు. పదితరగతి ప్రశ్న పత్రాలు బయటికి రావడం పై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.పరీక్ష నిర్వహణలో అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించడం పై పేపర్లు లీకేజీలు జరుగుతున్నాయన్నారు.ఇట్టి లేకేజీలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణలో దోషులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11వ తేదీన మహాదీక్ష హైదరాబాద్ నందు ఇందిరా పార్క్ దగ్గర ఉంటుందన్నారు. ఈ దీక్షకు వేలాది నిరుద్యోగులు ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను, ప్రణయ్, నాగరాజు, సాయిరాం ,మస్తాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలి

నవ తెలంగాణ- వనపర్తి రూరల్



వనపర్తి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది నిర్వహించిన సర్వే పారదర్శకంగా ఉందని మానవ హక్కుల రక్షణ సంక్షేమ అవగాహన ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు జిటి శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన అర్హులకు కేటాయింపు విషయంలో జరిగిన అన్యాయాన్ని పరిగణలోకి తీసుకొని నిజమైన అర్హులకు గుర్తించే వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేటాయింపు నిలుపుదల చేయాలన్నారు. కావున పూర్తి విచారణ చేసే వరకు ఫైనల్ లిస్ట్ ప్రకటించకుండా ఉండాలన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి లిస్టులో ఇండ్లు ఉన్న వారి పేర్లు కూడా ఉన్నాయని భూమి ఉన్నవారి పేర్లు కూడా ఉన్నాయన్నారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ఒక కుంట భూమిలేని ఇల్లు లేని నిరుపేద ల యినటువంటి వారికి కేటాయించాలని కోరారు. దీనిపై త్వరలోనే సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేస్తామన్నారు.

సీపీఆర్ శిక్షణ పై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా పోలీస్ శాఖ వారికి ప్రథమ చికిత్స పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ షాకింగ్ మాట్లాడుతూ అత్యవసరమైన పరిస్థితులలో ఎవరికైనా కరెంట్ షాట్ పాము కాటుకు యాక్సిడెంట్కు గురైనప్పుడు అత్యవసర సమయంలో మనము అందించి సీపీఆర్ శిక్షణ ధార ఎంతోమంది ప్రాణాలను కాపాడామన్నారు. ప్రమాదానికి గురైనటువంటి వారిని గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పిస్తూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలన్నారు. డిఎమ్ హెచ్ ఓ రవిశంకర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఏమి చేయాలి చాలామందికి తెలియదని ఆ సమయంలో హార్ట్ ఎటాక్ కు గురైన వారికీ సిపిఆర్ చేయడం ద్వారా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ఆ సమయంలో ఆ వ్యక్తికి మనం ఇచ్చే ధైర్యం ముఖ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి సీపీఆర్ ఏ విధంగా చేయాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల డాక్టర్ శ్రీహరి నాథ్ రెడ్డి ,డాక్టర్ నదియా ,ఆర్ ఐ జగన్, ఎస్సైలు, ఆర్ఐలు, ఏఆర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోటలో రన్ ఫర్ జీసస్ విజయవంతం



నవ తెలంగాణ కొత్తకోట

కొత్తకోట ఎంబీ సీయోను, హెబ్రోన్, ఆయా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉదయం చేపట్టిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఎంబీ సీయోను సంఘం నుండి పెద్దలు, యూత్, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలి రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ చౌరస్తాలోని నాలుగు వీధులలో తిరుగుతూ క్రీస్తు సువార్తను ప్రకటించారు. అనంతరం చౌరస్తాలో సంఘ కాపరులు ప్రార్థనలు చేశారు. అలాగే యేసుక్రీస్తు గొప్పతనం ఆయన కల్వరి సిలువలో చేసిన త్యాగాన్ని వివరించారు. సర్వమానవాళి నిమిత్తం పాపం లేనివాడు పరిశుద్ధుడు రక్తం చిందించాలి ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు అని హెబ్రోన్ సంఘ కాపరి పౌల్ బైబిల్ ను అనుసరిస్తూ సువార్తను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంబీ సీయోను సంఘ కాపరి జెవిఆర్, చైర్మన్ సుభాష్, కానాయపల్లి పాస్టర్ శాస్త్రి, పాస్టర్లు పౌలు, పాల్, చంద్రశేఖర్, విజయ్, హన్మంత్, దయాకర్, సంఘ సభ్యులు ప్రేమయ్య, అయ్యన్న, ప్రశాంత్, బోయాజ్, మిషేక్, భాస్కర్, ఇజ్రాయిల్, కర్ణ కుమార్, రాజు, సతీష్, పెద్ద కుర్మయ్య ప్రభుదాస్, మిక్సన్, ఇమ్మానియల్ తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి గాయాలు

నవతెలంగాణ-గండీడ్

బైక్ ఢీకొని గాయాలైన ఘటన మండల పరిధిలోని కొమిరెడ్డిపల్లి లో చోటుచేసుకుంది. ఎస్సై సైదయ్య కథనం ప్రకారం అంచన్ పల్లి గ్రామానికి చెందిన వడ్డే హన్మయ్య వయస్సు 50 సం.లు పని నిమిత్తము కొమిరెడ్డిపల్లికి తన బైక్ పై వెళుతుండగా కొమిరెడ్డిపల్లి కల్వర్టు సమీపంలో వెన్నచెడ్ గ్రామానికి చెందిన చెన్నయ్య వెనకాల నుండి అతివేగంగా బైకుతో ఢీ కొట్టాడు.ఈ ఘటనలు హన్మయ్యకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను108 అంబులెన్స్ లో జిల్లాఆసుపత్రికి తరలించారు.హన్మయ్య కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- వనపర్తి



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విభజన సందర్భంగా తెలంగాణకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో జరిగిన పార్టీ సానుభూతిపరుల సమావేశం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్ మాట్లాడుతూ మోడీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పది నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా కేవలం ఎన్నికల పర్యటన కు వచ్చినట్టు మోడీ వచ్చి వెళ్తున్నాడని, దీని మూలంగా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోగా తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, హనుమకొండలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితర హామీలను ఇచ్చి వాటిని నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని బొగ్గు గనులు సింగరేణి సంస్థకు టెండర్ ఇవ్వకుండా సింగరేణిని ప్రైవేటుకరించే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా విద్యుత్తు ఎల్ఐసి రైల్వే విమానాశ్రయాలు ఓడరేవులో లాభాలు ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ అమ్మేశారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి వ్యక్తి ఖాతాలో 15 లక్షల రూపాయలు రైతులు ఆదాయం రెండింతలు చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. అదేవిధంగా సామాన్యులు వాడే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజల పైన తీవ్రమైన భారాలు మోపారు అని అన్నారు మరొకవైపు రవాణా రంగంపై 1824 వేల కోట్ల రూపాయలు టోల్ ట్యాక్స్ పేరుతో టాక్సీలు విధించి రవాణా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని ఆయన అన్నారు కేవలం అదాని అంబానీలకు దేశ సంపద దోచు పెడుతున్నారని ఇదేమని అడిగితే జైళ్లలో పెడుతున్నారని మాట్లాడే స్వేచ్ఛ కూడా హరించి వేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పుట్టగతులు ఉండవని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డి కుర్మయ్య సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - అమరచింత

అమరచింత పట్టణంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రధాన కూడలిలోబీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, తెలంగాణ గిరిజన హార్టికల్చర్ యూనివర్సిటీ మంజూరు, బయ్యారం సింగరేణి గనులను ప్రైవేటీకరించడం ఆపాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వసూలు అయిన జీఎస్టీ నిధులను తిరిగి తెలంగాణ ప్రభుత్వానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెంచిన సిలిండర్, పెట్రోల్ ధరలను నియంత్రించాలని కోరారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇటి కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్, మండల నాయకులు ఎస్ విజయ్, వినోద్, సుజ్ఞానం, చందు, విజయ్ కుమార్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మేరకు నరేంద్ర మోడీ వ్యతిరేకంగా కార్యక్రమాన్ని చేస్తున్నట్లు పేర్కొన్నారు నరేంద్ర మోడీ గద్దె ఎక్కాక ముందు ఎన్నో హామీలు ఇచ్చాడు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదు మాట తప్పిన ప్రధానమంత్రి అని విభజన హామీలు నెరవేర్చలేదని, ఒక్కొక్కరికి లక్షలు ఇస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని తెలిపారు. ఇలా ఇవే కాకుండా కార్మికు వ్యతిరేక చట్టాలను రద్దు చేయడం, కావున విభజన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రానికి సందర్శించే హక్కు లేదని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు పెంచి పేదలను నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. మత ముసుగులో మనుషులను ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్, సహాయ కార్యదర్శి మోషే, లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి లింగన్న ,మండల నాయకులు నరసింహ శెట్టి, శివరాములు, భీమన్న ,మహేష్, బుచ్చన్న గోవర్ధన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



స్థలం కేటాయింపుపై మున్సిపల్ పాలకవర్గం హర్షం



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రతి శనివారం పెబ్బేరులో జరిగే సంత స్థలం మున్సిపాలిటీకి కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపాలిటీ పాలకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెబ్బేరులో శనివారం ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు సుభాష్ చౌరస్తానందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అక్కడి నుండి సంతలో ర్యాలీ నిర్వహించి పలువురు మాట్లాడారు. రాష్ట్రంలోని అతిపెద్ద సంత అయినటువంటి పెబ్బేరు సంతస్థలాన్ని ఎప్పటికీ సంత నిర్వహించుకునేందుకు వీలుగా మున్సిపాలిటీ కేటాయిస్తుండడం, మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు వందలాది కుటుంబాల జీవనోపాధి వ్యాపార లావాదేవీలు కొనసాగించేందుకు స్థలం కు శాశ్వత పరిష్కారం లభించడం అభినందించదగ్గ విషయమన్నారు. మున్సిపల్ పాలక వర్గ సమక్షంలో డప్పులతో బాణాసంచా కలుస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మున్సిపల్ పాలక వర్గ సభ్యులు,పెబ్బేరు, శ్రీరంగాపురం పట్టణ మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ పండుగలు ఐక్యతకు చిహ్నం

నవతెలంగాణ - తిమ్మాజీపేట

గ్రామాల్లో నిర్వహించే పండుగలు ప్రజల ఐక్యతను చటుతాయని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండలంలో గుమ్మకొండ గ్రామంలో గత రెండు రోజుల నుంచి బొడ్రాయి పండుగ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు గ్రామాల్లో నిర్వహించే పండుగలు సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. శనివారం గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున కోట మైసమ్మ బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ ఉపసర్పంచ్ నరేందర్ జి గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-ధన్వాడ

నారాయణపేట జిల్లాలోని నూతన రూరల్ పోలీస్ స్టేషన్ మరియు ధన్వాడ పోలీస్ స్టేషన్ల భవన నిర్మాణ పనులను శనివారం జిల్లా ఎస్పీ శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులను నాణ్యతతో కట్టాలన్నారు. పనులు వేగవంతం చేయాలన్నారు.

ఉపాధి హామీలో మోతుక ఇస్తరాకుల పరిశ్రమను అనుసంధానం చేయాలి

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి రాయినిపల్లె గ్రామస్తుల వినతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఉపాధి హామీ పథకంలో మోతుక ఇస్తరాకుల పరిశ్రమను అనుసంధానం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి శనివారం పానగల్ మండలం రాయినిపల్లె గ్రామస్తులు మన్యం మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ గతంలో మేము మోతుకాకులను సేకరించి వేసవి కాలంలో విస్తరాకులను తయారు చేసుకొని వందల కుటుంబాలు జీవనోపాధి పొందుతుండే వారమని ఇప్పుడున్న పరిస్థితులలో కెమికల్స్ తో తయారైనటువంటి పేపర్ ప్లేట్లు రావడం ద్వారా ప్రజలందరూ వాటికి అలవాటు పడ్డారని తెలిపారు. రసాయనలతో తయారవుతున్న పేపర్ ప్లేట్లను వాడటం వలన పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు, వర్షాలు రాక మోతుక చెట్లు తగ్గిపోయాయని తద్వారా మా కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కానీ నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి చెరువులో నీళ్లు ఉన్నాయని పచ్చటి పంటలతో కళకళలాడుతున్నాయని గుర్తుచేశారు. పానగల్ మండలంలోని 25 గ్రామాలలో మోతుకాకుల తయారీ ద్వారా జీవనోపాధి పొందే వారమని తిరిగి ఇప్పుడు వాటికి ప్రోత్సాహం కల్పించాలని కోరారు. ఇప్పుడున్నటువంటి ఎత్తిపోతల పథకాల ద్వారా కాలువలు త్రవ్విన ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలలో లక్షలాది మోదుక మొక్కలు నాటి మా జీవనోపాధికి తోడ్పడాలన్నారు. ఈ మూతికాకుల సేకరణను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అనుసంధానించాలని వారు కోరారు. దీనివలన మోతుకాకుల తయారు చేసే కుటీర పరిశ్రమలు కూడా బలపడతాయని ప్రకృతి నుంచి లభించిన విస్తరాకులు చౌకగా వినియోగదారులకు అందించవచ్చునని తెలిపారు.



పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు




ఊట్కూర్: పదోతరగతి పరీక్షల సందర్భంగా మండ లంలోని పులి మామిడిలో పాఠశాలలో పదోతర గతి పరీక్షలకేంద్రాల వద్ద పోలీసు లు బందోబస్తు నిర్వహించారు. పరీక్షాకేంద్రాల వద్ద 144సెక్షన్ నెంబర్లు ఉన్నందున పరీక్ష కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎవరూ గుం పులు గుంపులుగా ఉండరాదని ఎస్సై రాములు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు ఎస్సై పర్యవేక్షిస్తున్నారు. పరీక్షలు ప్రశాంతంగా కొనసా గుతున్నాయి.

నవతెలంగాణ

నాగర్‌కర్నూలు

3

ఆదివారం 9 ఏప్రిల్ 2023



మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- అలంపూర్

శనివారం అలంపూర్ చౌరస్తాలోని వైష్ణవిస్కూల్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్వేరోస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిపాక నవీన్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కోరారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నేడు స్వేరోస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్‌మేళాలో నిరుద్యోగ యువతి, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, ఐటీ, సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసీ మెంబర్లు హేమంత్, శ్యామ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడవెల్లి సురేష్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- ప్రజా సంఘాలు



నవతెలంగాణ -అచ్చంపేట

మండలంలోని మున్ననూర్ గురుకులపాఠశాలలో మృతి చెందిన నిఖిత కుటుంబానికి న్యాయం చేయాలని అన్నిరాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు చేస్తున్న దిగ్బంధానికి జాతీయ రహదారి నిర్మానుష్యంగా మారింది. నిఖితన్యాయ కమిటీ పిలుపుమేరకు శనివారం హాజీపూరు చౌరస్తాలో జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ, బీజేపీ అసెంబ్లీ ఇన్చార్జి సతీష్ మాదిగ, తెలుగు దేశం ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య మాట్లాడారు.. నిఖిత కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 50 ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిఖిత కుటుంబానికి న్యాయం చేసేవరకు భవిష్యత్ కాలంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిఖిత మృతిచెంది 32 రోజులు గడుస్తున్నప్పటికీ ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆలోచన ఎంపీ, ఎమ్మెల్యేలకు లేకపోవడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కాసిం మాదిగ, మహేష్ మాదిగ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి మహర్దశ ..



నవ తెలంగాణ- వెల్దండ

ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి రాకతో దేవాలయాల అభివృద్ధికి మహర్దశ చేకూరిందని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉబ్బల గట్టుతాండ గ్రామపంచాయతీ పరిధిలో మల్లయ్య గుండు తండాలో వెలిసిన కాళికామాత ఆలయ అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తామని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం రాఘవేందర్ రెడ్డి అందజేసిన రూ. 50వేల రూపాయలను వరప్రసాద్ రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఛైర్మన్ రాఘవేందర్ రెడ్డి గ్రామాల్లో ఇచ్చిన హామీల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్యా నాయక్, తార్యనాయక్, ఎన్టీఆర్ గణపతి, వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



ధరూర్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శనివారం లబ్ధిదారులు రేణుకకు చికిత్సనిమిత్తం రూ. 20 వేల చెక్కును, పార్వతమ్మకు చికిత్స నిమిత్తం రూ. 20వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ బీఎస్ కేశవ్, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షా కేంద్రం తనిఖీ

ధన్వాద: పదోతరగతి పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో మండలంలోని కొండాపూర్‌లో శనివారం జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌ను ఎస్పీ శ్రీఎన్ వెంకటేశ్వర్లు తనిఖీచేశారు. పరీక్ష నిర్వహణ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ సిబ్బంది, పోలీస్ సిబ్బందికి మొబైల్‌ఫోన్‌లు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏ సమస్య ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలియజేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నర్వ: మండల పరిధిలోని రాయికోడ్‌లో ఏర్పాటుచేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం గోడ పత్రికను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద విగ్రహాల దాత దండుఅయ్యప్ప, బీఆర్ఎస్ నాయకులు డి శంకర్, గడ్డం నరసింహ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్యలు, పూలే విగ్రహ నిర్మాణ కమిటీ, రాయికోడ్ వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీ అంజి, పి రవి, ఎం శంకర్, ఎం రాములు, మారెప్ప, గుబ్బ రమేష్, అయ్యన్న నరసింహ, బాబు, సత్తి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనాన్ని తిలకించిన పాఠశాల విద్యార్థులు

ఊట్కూర్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన పకృతి వనాన్ని శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు తిలకించారు. ఈ సం దర్భంగా ప్రకృతి వనంలో ఉన్న చెట్లు మొక్కలు వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. వారి తల్లిదండ్రు లు గ్రామస్తులు ఖాళీ సమయం దొరికినప్పుడు పిల్లలతోపాటు వచ్చి వనభోజనాలు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ఆనంద్, గీత, వన సేవకులు సంజప్ప, హన్మంతు, అంజి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



హామీలను వెంటనే అమలు చేయాలి



కందనూలులో..



ధరూర్‌లో..

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు

నవతెలంగాణ- కందనూలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విభజన సందర్భంగా తెలంగాణకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్‌చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు అమలు చేయలేదని, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరాకరిస్తున్నదని, విమర్శించారు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, హనుమకొండలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితర హామీలను ఇచ్చి వాటిని నిలబెట్టుకోలేదన్నారు. అదేవిధంగా విద్యుత్, ఎల్ఐసీ, రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులో లాభాలు ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ అమ్మేశారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సామాన్యులు వాడే వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపారని అన్నారు. ఇప్పటి కైనా కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలోబీజేపీకి పుట్టగతులుండవని ఆయన ఆరోపించారు. అదేవిధంగా కందికొండ రామస్వామి పేదలకోసం కమ్యూనిస్టుగా మారి కమ్యూనిస్టు పార్టీకి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామస్వామి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, కందికొండ గీత, నాయకులు పొదిలరామయ్య, అంతటి కాశన్న, ఏ. యాదయ్య, శివశంకర్, లక్ష్మీప్రియ, నరసింహ, సుధాకర్, ఆంజనేయులు, రాజు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనకు వ్యతిరేకంగా సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ రాష్ట్రంపై వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని అన్నారు. సింగరేణి వంటి సంస్థలను పూర్తిగా ప్రైవేటికరించడానికి కేంద్రం పూనుకుంటున్నదని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆంజనేయులు, విష్ణు, దేవన్న, భాస్కర్, పరుశరాముడు, లక్ష్మన్న, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గోపాల్, నర్సింహులు, ఆది, కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలం పరిధిలోని జటప్రోలులో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం కేంద్రం, తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ విభజన సమయంలో బీజేపీ ప్రభుత్వం ఇచ్చి న విభజన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఎస్ హనుమంతు, శ్రీనివాసులు, గోపాల్, వెంకటేష్, తరుణ్, రాయుడు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమా లకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్య దర్శి కొండన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నంది ఫంక్షన్‌హాల్లో నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పా ల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి హామీ అమ లు చేయలేదన్నారు. ప్రతిఏటా కోటి ఉద్యోగాల పాటు ప్రతి భారతీయుడికి తన అకౌంట్లో రూ. 15 లక్షల రూపాయలు వేస్తామన్న హామీ గాలిమూటగా మారిందన్నారు. ధరల పెరుగుదల అదుపు చేయకపో వడంతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయ న్నా రు. భారతదేశ సంపదను ప్రపంచ కుబేరుల చేతుల్లోకి దోచి పెడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు పి వెంకటేష్, మండల కార్యదర్శి రాములు, నాయకులుమోహన్, మాసన్న, శ్రీనివాసులు, రాము పాల్గొన్నారు.

తెలకపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతు నొక్కి పబ్బంగడుపుకొంటు నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం పెడుతూ కార్పోరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ నర్సింహా విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబించే విధానాల ద్వారా సామాన్య ప్రజలకు కనీసం ప్రశ్నించే హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే కాంగ్రెస్ నాయకుడు రా హుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేశారని వారు అన్నారు. "బీజేపీ హటావో దేశికిబచావో" ఇంటి ఇంటికి సీపీఐ పేరుతో ఈనెల 14 నుంచి నిర్వహించనున్న సీపీఐ పాదయా త్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈపాదయాత్ర ద్వా రా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె కేశవులుగౌడ్, మండల కార్యదర్శి రవీందర్, సీనియర్ నాయకులు నర్సింహా, బాలము రత్నకృష్ణ, శివశంకర్, వెంకటస్వామి పాల్గొన్నారు.



మరికల్‌లో..



తెలకపల్లిలో..



పెంట్లవెల్లిలో..

కాంగ్రెస్ కార్యకర్తలే తన బలగం

- కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా
- టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్‌రావు



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే తన బలగమని టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు ధీమా వ్యక్తం చేస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు. శనివారం మండలంలోని ముష్టిపల్లిలోని తన గెస్ట్‌హౌస్‌లో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఐక్యమత్యమే మహాబలం అని కొత్త లీడర్లే రేపటి రథ సారథులు అని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొంతమంది నాయకులు రోజుకో పార్టీ పేరు చెబుతూ పార్టీలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని దీనికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దని అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని కొల్లాపూర్ కోటపై మళ్లీ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తానని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కొల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిచి వ్యక్తిని నేనేనని ఆయన ధీమాను వ్యక్తం చేస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాముయాదవ్, కొల్లాపూర్ మైనార్టీ అధ్యక్షుడు బాలపీరు, కొల్లాపూర్ మైనార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్, మండల కాంగ్రెస్ నాయకులు, పెరుమాండ్లపల్లి గ్రామ సర్పంచ్ భయ్యపు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్, మండల అధ్యక్షుడు పరుశరాం నాయుడు, పాన్ గల్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్, మండల సేవాదళ్ అధ్యక్షుడు శ్రీను, వీపనగండ్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, దేదినేనిపల్లి సర్పంచ్ కొండల్‌రావు, ముష్టిపల్లి సర్పంచ్ నాగమ్మకురుమయ్య, ముష్టిపల్లి ఎంపీటీసీ ఖాజా, వీపనగండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, పెద్దకొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి వంకేశ్వర్ రాజు, పాన్‌గల్ మండల కాంగ్రెస్ నాయకులు శాఖాపూర్ సుధాకర్‌యాదవ్, మండల నాయకులు దండు చంద్రయ్య, ముష్టిపల్లి గ్రామ ఉప సర్పంచ్ శివతేజ, చిన్న కారుపాముల కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం..

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి.



నవ తెలంగాణ- వెల్దండ

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వెల్దండ మండలం ఉబ్బలగట్టు తాండకి చెందిన కంసా పేరిట మంజూరైన రూ. 24 వేలు గోపాల్ పేరిట మంజూరైన రూ. 15 వేలు విజయ పేరిట మంజూరైన రూ.17 వేల సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లడుతూ.. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ బడ్స్ స్కూల్‌లో యూత్ ఫెస్టివల్

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్‌స్కూల్‌లో గత 3రోజులుగా యూత్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజున శనివారం చిన్నారుల నృత్య ప్రదర్శనలు, డ్రామా, పరేడ్‌లు నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి తెలిపారు. శనివారం ఓలమల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి స్థానిక ఎస్సైరాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల దేశభక్తికి సంబంధించిన నృత్యాలు, దైవ భక్తికి సంబంధించినను నృత్యాలు, సాంప్రదాయానికి సంబంధించిన డ్రామాలు చాలా బాగున్నాయని, అలాగే చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలపై చూపుతున్న శ్రద్ధచదువుపై చూపాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రఘుపతిరెడ్డి, డైరెక్టర్ కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రితురాజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రాణాలు కాపాడిన పోలీసులు

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



పేట పట్టణంలోని బాహర్‌పేటవీధికి చెందిన బొడ్డంకోరి అంజప్ప తండ్రి హనుమంతు (36) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి చనిపోతున్నానని కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా తెలపడంతో కుటుంబసభ్యులు అప్రమత్తమై వెంటనే పేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ రవిబాబు, ఎస్సై సురేష్‌లకు తెలపడంతో అప్రమత్తమై పోలీసులు శివ, రాము, ఆంజనేయులు కానిస్టేబుల్‌లను పంపించి సెల్ఫోన్ టవర్‌లోకేషన్ ఆధారంగా వ్యక్తిని గుర్తించి కొండ రెడ్డిపల్లి చెరువు శివారు సమీపంలో చెట్లకింద పురుగుల మందు తాగుతుండగా గమనించిన పోలీసులు వెంటనే అంజప్పను జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతడికి చికిత్స చేసి ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని ఆరోగ్యం నిలకడ ఉందని తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు. కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంలోని తోడేటి చెన్నారెడ్డి, కొత్తపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో ఉమ్మడి మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తోడేటి చెన్నారెడ్డి, కొత్తపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లను సందర్శించి ఆత్మీయ సమ్మేళనం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డి, సర్పంచ్ దార్లకుమార్, రైతు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, జియగుడ అధ్యక్షుడు జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

గణిత పరీక్షకు 32మంది విద్యార్థులు గైర్హాజరు



నారాయణపేట టౌన్: జిల్లా వ్యాప్తంగా 38పరీక్ష కేంద్రాలలో 7569 మంది విద్యార్థులు పరీక్షరాయాల్సి ఉండగా 7537 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. 32 మంది విద్యార్థులు గైర్హజరైనట్లు డీఈవో లియాకత్ అలీ తెలిపారు. మక్తల్ మండల కేంద్రంలో 6 పరీక్ష కేంద్రాలు, మండలంలో 3పరీక్ష కేంద్రాలు, మరికల్ మండలంలో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ప్రశాంతంగా పరీక్ష ముగిసినట్లు తెలిపారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ- కొల్లాపూర్

రంజాన్ సందర్భంగా ఉపవాసం చేపట్టే ముస్లింలకు కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు శనివారం ఈద్గా ఖాదర్ బాషా దర్గా ప్రాంగణంలో మసీదుల వద్ద నమాజ్ ముగిసిన అనంతరం పండ్లు పలాలతో భోజనాలు ఇఫ్తార్ విందులు సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్ష చేపడుతున్న ముస్లింలకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ విందులో ముస్లింలు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

కల్వకుర్తి: నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అర్జున్ రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ ప్రకటన వెంటనే చేయాలనే డిమాండ్ తో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు లీకేజీ కావడం వల్ల ఉద్యోగాలపై ఎంతో ఆశ పెట్టుకున్న నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ప్రశ్న పత్రాల లీకేజ్ సంబంధించిన పరీక్షలు పూర్తిగా రద్దు చేసి వెంటనే కొత్తగా ఉద్యోగాల ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ



అలంపూర్: మండల పరిధిలోని జిల్లెలపాడు, సుల్తానాపురం, రేలంపాడు, గ్రామాల్లో శనివారం నియోజకవర్గ ఇన్చార్జి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగట్టాలని, అధికార పార్టీని గద్దె దించాలన్నారు. అనంతరం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దిలేటి, ముజీఫ్, చంద్రశేఖర్ నాయుడు, భాస్కర్, విశ్వం, సామెల్, రఘుపతి నాయుడు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌రెడ్డికి నివాళి

నవతెలంగాణ- కోడేరు

మండలంలోని కొండ్రావుపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఈ వద్ది విష్ణువర్ధన్‌రెడ్డి గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతల పల్లి జగదీశ్వర్‌రావు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

